ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 10 ఆగస్టు , 2026 | పేజీలు :5



## అక్కా..మొక్కజొన్న కంకుల రేటెంతా?

ప్రజాపక్షం/నకిరేకల్ : నకిరేకల్ పట్టణం లోని కడపర్తి రోడ్డులో మొక్కజొన్న కంకులు విక్రయిస్తున్న మహిళను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం ఆప్యాయంగా పలక రించారు.అక్కా..మొక్క జొన్న కంకుల రేటెం అని అడిగి,ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకోవడమే లక్ష్య మని చాటుతూ ఎమ్మెల్యే చూపిన ఆప్యా యత స్థానికులను ఆకట్టుకుంది.




డిండి మండలం ఖానాపూర్ గ్రామంలో సిపిఐ ప్రజా చైతన్యయాత్రకు ముఖ్య అతిధిగా హాజరైన పల్లా వెంకట్‌రెడ్డి. డప్పు చప్పుళ్లతో, కళాకారుల పాటల నడుమ గ్రామ పుర వీధుల గుండా ర్యాలీ.



చౌటుప్పల్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ప్రజాచైతన్య యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం. ప్రజలను ఆకట్టుకున్న సిపిఐ కార్యకర్తల భారీ ర్యాలీ

వివరాలు మెయిన్‌లో

# సాగుకు నీటి కటకట... ప్రత్యామ్నాయాలే దిక్కట!

అడుగంటిన భూగర్భ జలాలు...
విచ్చలవిడిగా బోరు బావుల ఏర్పాటు....
ఒక్క సీజన్ కే సాగునీరు రాక అల్లాడిపోతున్న ఆయకట్టు రైతులు... సాగర్‌కు చేరుతున్న వరద నీరు

**ప్రజాపక్షం/హాలియా:** ఉంటే ఉట్ల పండగ... లేదంటే సట్ల పండగ అన్న చందంగా మారింది నాగార్జునసాగర్ ఆయకట్టు రైతుల పరిస్థితి... ఒక్క సీజన్ కే సాగునీరు రాకపోవడంతో ఆయకట్టు రైతులు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. సాగర్ డ్యాంలో నీరు ఉన్నప్పుడు విచ్చలవిడిగా విడుదల చేసిన అధి కారులు ఆ నీరు అడుగంటి పోవడంతో ఇప్పుడు తాగునీటికి నీరు అందిద్దా మన్నా నీటి చుక్కను వదల్లేని దుస్థితి నెలకొంది. ఇలా యే యేటి కాయేడు ఇవే పరిస్థితులు పునరావృతం అవుతున్నా అటు అధికారుల్లోనూ ఇటు రైతుల్లో కూడా ఆలోచనా సరళి మారకపోవడం గమనార్హం. నాగార్జునసాగర్ డ్యాములో ప్రస్తుతం నీటి లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో తాగునీటికి నీటిని విడుదల చేయాలన్న చేయలేనంత దుర్భర స్థితి ఏర్పడింది. గత ఏడాది ఇదే సమ యానికి లక్షల క్యూసెక్కుల వరదనీరు భారీగా సాగర్ డ్యాములోకి చేరడంతో వాటిని నిలువ చేసుకునే పరిస్థితి లేకపోవడంతో వచ్చిన నీటిని వచ్చినట్లే దిగు వకు విడుదల చేశారు. కానీ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థి తులు నెలకొని చుక్కనీరు సాగర్ డ్యాములోకి రావడం లేదు. దీని మూలంగా సాగర్ డ్యాములో నీటి లభ్యత ఆందోళన కలిగిస్తుంది. ఈ క్రమంలో సాగర్ ఆయకట్టు రైతులు సాగర్ డ్యాం పై ఆశలు పెట్టుకోక ప్రత్యామ్నాయల సాగుకు సిద్ధమవుతున్నారు. ఎగువన శ్రీశైలం డ్యాం పైన వర్షాలు భారీగా పాడడంతో భారీ వరద శ్రీశైలం డ్యామ్ లోకి చేరి ఖరీఫ్ సాగుపై ఆశలు చిగురింప చేసింది. ప్రస్తుతం నాగార్జునసాగర్ డ్యాంకు ఆశించిన స్థాయిలో నీరు రాకపోయినప్పటికీ శ్రీశైలం నుంచి వచ్చే వరద తో ఖరీఫ్ ఆలస్యమైనా ముందస్తు రబీకి నీరు వస్తుం దనే ఆశలు మాత్రం రైతుల్లో నెలకొంది. అయితే ఈ ఏడాది ఆగస్టు నెల వచ్చినా ఇప్పటివరకు వర్షాలు ఆశించిన స్థాయిలో కురువకపోవడంతో భూగర్భ జలాలు భారీగా పడిపోయాయి. ఈ క్రమంలో రైతులు వ్యవసాయ బోర్లు, బావులు తీసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల ప్రభా వాన్ని ఆసరా చేసుకుని వ్యవసాయ బోర్లు వేసే వారు ఒక్కసారిగా ధరలను భారీగా పెంచారు. ఒక ఫీట్ కేసింగ్ వేయాలంటే 400 రూపాయల ధర పలుకు తుంది. అదే బోరు ఒక ఫీట్ వేసేందుకు 90 రూపాయల మేర వసూలు చేస్తు న్నారు. దీంతో విధిలేని రైతులు భారీ మొత్తంలో డబ్బులు చెల్లించి వ్యవసాయ బోర్లను వేయిస్తున్నారు. సాగర్ డ్యాంకు ప్రస్తుతం వస్తున్న నీరు కేవలం 13500 క్యూసెక్కులు మాత్రమే కావడంతో ఈ ఖరీఫ్ కి సాగునీరు వచ్చే పరిస్థితులు ఇప్పట్లో కనబడటం లేదు. సాగర్ డ్యాంలో నీటి నిలువలు 590 అడుగులు కాగా ప్రస్తుతం 518.30 అడుగుల మేరనే నీరు ఉంది. 312.0450 టీఎంసీల నీటి



నిల్వకు గాను 146.1945 టీఎంసీల మీరు మాత్రమే నిల్వ ఉంది. దీనివలన సాగునీటికి నీరు వచ్చే పరిస్థితి లేదని అభిప్రాయం రైతుల్లో నెలకొంది.ఈ క్రమంలో కొద్దో గొప్పో వ్యవసాయ బోర్లు ఉన్న రైతులు పంటకు కార్తెల బలం పోతుందనే భయంతో వరి నారును పెంచుకున్నారు. ఇక ఎడమ కాలువకు నీరు వచ్చే అవకాశాలు కనుచూపు మేరలో కనిపించే పరిస్థితి లేక రైతులు బోర్లు, బావు లను వేయించుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ఖరీఫ్ సీజన్లో ప్రతి సంవ త్సరం ఒక నల్గొండ జిల్లాలోనే సుమారు ఐదు లక్షల ఎకరాలపైనే వరి సాగు చేప ట్టేవారు . కానీ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ సాగు 70 శాతానికి పడిపోయిందని అధికారులు చెబుతున్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని గ్రామాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బిజేపి మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ అన్నారు. ఇల్లులేని నిరుపేద కుటుంబాలు, కూలీలు, వృద్దులు నిరాశ్రయులు ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కలకోసం ఎదురుచూస్తున్నారని అలాంటి అర్హులకు పథకం అందకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామాన్ని మాత్రమే ఫైలట్ ప్రాజెక్టుగా తీసుకుని మిగిలిన గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు పథకం మంజూరు చేయకుండా జాప్యం చేయడం ప్రజలను అసహనానికి గురి చేస్తుందన్నారు.

## నేడు జరిగే జైల్‌భరోను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/చివ్వెంల:** నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకునేందుకు 2026 ఆగస్టు 10న జరిగే జైల్‌బరోను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు అన్నారు. ఆదివారం చివ్వెంల మండల కేంద్రంలో జైల్‌బరోను విజయవంతం చేయాలని కోరుతూ మండల వ్యాప్తంగా జీపు ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇట్టమల్లి స్టాలిన్, బొప్పాని సులేమాన్, ఏర్పుల అమ్మయ్య, వీరయ్య ఏసు, బుర్రి నవీన్, రామయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరుస సమీక్షలతో సబ్‌స్టేషన్ పనులకు వేగం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వరుస సమీక్షలతో సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌ష్టేషన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. సబ్‌ష్టేషన్ నిర్మాణం పూర్తయితే చిమిర్యాల, పరిసర గ్రామాల రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా మెరుగుపడి, తరచూ ఏర్పడే అంతరాయాలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పనులు వేగంగా జరుగుతుండటంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాజగోపాల్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఆర్టీసీ డిపోలో కార్మికులతో జరిగిన సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు మాట్లాడుతూ సమ్మె సందర్భంగా జరిగిన చర్చలపై రాబోయే ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ బస్సు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులకు వివరించారు. ఆదివారం ఎఐటియుసి ఆఫీస్‌లో టిజిఎస్‌ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సూర్యాపేట డిపో జనరల్ బాడీ సమావేశంలో అధ్యక్షులు నేలపట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. డిపో ఎంప్లాయిస్ యూనియన్ కమిటి వారు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ముఖాముఖి కార్యక్రమంను జయప్రదం చేశారు. రాష్ట్ర కార్యదర్శి కెఎస్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ రీజియన్ వ్యాప్తంగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించి పెట్టిందని, రాబోయే ఎన్నికల్లో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్‌కి సూర్యాపేట డిపో కార్మికులందరూ బస్సు గుర్తుపై ఓటువేసి విజయం చేకూర్చాలని తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో సూర్యాపేట డిపో ఎంప్లాయిస్ యూనియన్ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యాపేట డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా దంతాల రాంబాబు, గౌరవ సలహాదారులుగా నేలపట్ల సైదులు, డిపో అధ్యక్షులుగా వాంకుడోతు సేవ్య, ప్రధాన కార్యదర్శిగా లక్కమళ్ల రాజశేఖర్, కోశాధికారిగా విజయ్‌తో పాటు 14 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంప్లాయిస్ యూనియన్ రిజీయన్ అధ్యక్షులు జమాల్‌గౌడ్, కార్యదర్శి ఎన్ఆర్‌సి రాజు, బిఎస్‌రెడ్డి 20 మంది కార్మికులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాలలో మార్పు తీసుకరావాలి



**ప్రజాపక్షం/మునగాల:** యువత రాజకీయాలలో మార్పు తీసుకరావాలని, విద్యార్థి నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ అధ్యక్షతన నిర్వహించిన నిరుద్యోగ యువజన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. నీతి, నిజాయితీ, ధర్మంతో కూడిన నాయకులు ఉంటేనే దేశంలో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లో రావాలని ఆయన అన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ బృతి, ఉద్యోగాల నోటిఫికేషన్లు వేయకపోవడం వల్ల నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసిసేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మారావు, గ్రామసర్పంచ్ చల్లా గురవయ్య, బిసి సంఘం నాయకులు దూళిపాళ శ్రీనివాస్, ఏనుగుల నాగేశ్వరరావు, పోలోజు మహేష్‌చారి, బత్తుల రాంబాబు, సంద్రాల లింగయ్య, వేట శివాజీ, బడుగుల నాగార్జున, గడ్డం లక్ష్మి నారాయణ, ఆకుల గోపిచంద్‌గౌడ్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎరువుల వినియోగం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎరువులను సక్రమంగా వినియోగించాలని కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త అధికారి నరేష్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్టార్ బ్లాంకెట్ హల్‌లో ఇప్కో జిల్లా మేనేజర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎరువులపై డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానో ఎరువుల వినియోగం, వాటి ప్రయోజనాలపై డీలర్లు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. రైతులకు నానో ఎరువుల వినియోగ విధానం, ప్రయోజనాలను వివరించి శాస్త్రీయ పద్దతుల్లో వ్యవసాయం చేసేలా అవగాహన కల్పించాలని కోరారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ



సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. ఇప్కో ఎరువులను వినియోగించే రైతులకు సంకటహరణప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ వంశీ, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## 2002 సేల్ అగ్రిమెంట్ ప్రకారం కల్యాణ మండపం నిర్మించాలి



**ప్రజాపక్షం/చిట్యాల :** పట్టణంలోని భువనగిరి రోడ్డులో టీటీడీ కల్యాణ మండపం ఏర్పాటుకు 2002లో చేసుకున్న సేల్ అగ్రిమెంట్ ప్రకారం 1.12 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసి అక్కడ కల్యాణ మండపాన్ని నిర్మించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన చిట్యాలలోని భువనగిరి రోడ్డులో కల్యాణ మండపం కోసం గతంలో కొనుగోలు చేసిన ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం విరాళాలతో,ప్రజల సహకారంతో కొనుగోలు చేసిన భూమిని గత 26 ఏళ్లుగా యథావిధిగా ఉంచారని తెలిపారు. అయితే నూతనంగా ఏర్పడిన మున్సిపల్ పాలకవర్గం ఈ భూమిపై కన్నేసి,కబ్జా చేసేందుకు ప్రయత్నించడం సరికాదని విమర్శించారు. ప్రజా అవసరాల కోసం ఉద్దేశించిన భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ పెద్దలతో పాటు మున్సిపల్ పాలకవర్గంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమాన్ల శ్రీనివాస్ రెడ్డి,బొబ్బల శివశంకర్ రెడ్డి,జిట్ట బొందయ్య,స్థానిక కౌన్సిలర్లు నిమ్మనగోటి శ్రీనివాస్,ఎస్‌కె షబానా అజీముద్దీన్ ఉన్నారు.



## ప్రజా చైతన్యయాత్రను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** ప్రజాస్వామ్య ప్రక్రీయపై నమ్మకాన్ని పునరుద్ధరించడానికి భారతదేశానికి తక్షణమే సమగ్ర ఎన్నికల సంస్కరణ అవసరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ప్రజాచైతన్యయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. సూర్యాపేటలో నేడు జరిగే జైల్ బరోను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్‌డి ఫయాజ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, తొండ గ్రామ కార్యదర్శి కనక అశోక్, జంపాల శ్రీను, సుంచు సత్తయ్య పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణాన్ని ఆరోగ్య మిర్యాలగూడగా మార్చేందుకు ప్రతి ఇంటి నుంచి చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని బిఎస్ఎన్ఎల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక హౌసింగ్ బోర్డులో సుమన్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు వారి ప్రతిభను బట్టి బహుమతులు అందజేసే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది కరాటే విద్యార్థినీ విద్యార్థులకు సొరకాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో శారీరక దృఢత్వం చాలా అవసరమని, ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం జననేత్రి ఫౌండేషన్ అధినేత డాక్టర్ మునీర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి మహిళా తగిన ఆత్మరక్షణ కోసం కచ్చితంగా కరాటే శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శివ, భారతి, అజయ్, కార్తికేయ, ప్రవళిక, ఉష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పోతు భాస్కర్ అదేశాల మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరగాంధీ స్థాపించిన యువజన కాంగ్రెస్ ద్వారా ఎంతోమంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగులవాసు, బానోతు సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతమళ్ల రమేష్, జానయ్య, నరేందర్‌నాయుడు, సాయినేత, నారాయ ణ, దివ్య, మాదవరెడ్డి, సమీర్, అనిల్, నరే ష్, శివ, మధు, శివమణి, సుధీర్, సాయి కృష్ణ పాల్గొన్నారు.





## ఉప సర్పంచుల సంఘం జిల్లా కార్యవర్గంలో శిరీష సురేష్

**ప్రజాపక్షం/నకిరేకల్(కట్టంగూర్ ):** తెలంగాణ ఉప సర్పంచుల సంఘం నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా కట్టంగూర్ మండలం చెర్వుఅన్నారం గ్రామ ఉప సర్పంచ్ పొన్న శిరీష సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.హైదరాబాద్ కొత్తపేటలోని రాజధాని ఫంక్షన్ హాల్లో రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఉప సర్పంచులకు నెలవారీ గౌరవ వేతనం, విధుల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల ఉప సర్పంచులకు చెక్ పవర్ కల్పించడం స్వాగతించదగ్గ నిర్ణయమని, గౌరవ వేతనాన్ని కూడా వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు లావుడ్యా రాములు నాయక్,థరాష్ట్ర అధ్యక్షుడు ఎస్. గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోప్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ప్రజాపక్షం/డిండి;** ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల మూలంగా రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి రెహానా అన్నారు . ఆదివారం మండలంలోని ఎర్రారం గ్రామంలోని బీడు భూములుగా ఉన్న పంట పొలాలను సందర్శించారు. ఈసందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ పొలాలను బీడుగా వదిలేయకుండా తక్కువ నీటితో పండే పంటలయినటువంటి మినుము, పెసర వంటి ఆరుతడి పప్పు ధాన్యాపు పంటలను సాగు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బొడ్డుపల్లి వరసాల లక్ష్మ య్య, ఉప సర్పంచ్ నాజీయా అబ్దుల్ సమీ, రైతులు షకిల్, సాయికుమార్, రాములు పాల్గొన్నారు.

## లక్ష్మినారాయణను పరామర్శ

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** బోడుప్పల్ శ్రీకార ఆసుపత్రిలో గుండెపోటు కారణంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బిఆరెస్ మండల నాయకులు లగ్గాని లక్ష్మి నారాయణని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, వారికి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/డిండి;** భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం డిండి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ జెండాను మండల అధ్యక్షులు గడ్డమీది సాయి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల బాధ్యులు, డిండియువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేయాలి!



**ప్రజాపక్షం/హాలియా:** సాగర్ ఎడమ కాలువకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ డిమాండ్ చేశారు. ఆదివారం నాగార్జునసాగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీశైలం జలాశయానికి భారీ వరద నీరు చేరుతుండటంతో సాగర్ జలాశయానికి వరద నీరు ప్రారంభమైందని చెప్పారు.అయితే బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం నల్లగొండలో జరిగిన ఒక సమావేశంలో సాగర్ జలాశయానికి నీరు వచ్చిన ప్రస్తుతం తాగు నీరు అవసరాలకే వాడతామని రైతులు ఎడమ కాలువ పరిధిలో వరి పంటలు సాగు చేయొద్దు అనడం విడ్డూరంగా ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టు అయిన సాగర్ జలాశయానికి వరద నీరు వస్తున్నాడంతో రైతులు వరి సాగుకు సన్నద్ధమవుతున్న తరుణంలో మంత్రి ఇలాంటి ప్రకటనలు చేయడం వారిని మోసం చేయడమేనని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత సాగునీటి రంగాలన్నీ నిర్వీర్యం చేశారని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించి సాగునీటి రంగాలను మరింత పటిష్టం చేసి ప్రస్తుత ఖరీఫ్ లో ఎడమ కాలువకు తక్షణమే సాగునీరు విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మహిళా రిజర్వేషన్‌లో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** దేశ జనాభాలో బీసీల వాటా గణనీయంగా ఉన్నప్పటికీ, రాజకీయ నిర్ణయాధికార వ్యవస్థల్లో బీసీ మహిళలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం తీవ్ర అసమానతకు నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం పేర్కొన్నారు.బుధవారం నల్లగొండలోని బీసీ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలందరికీ రిజర్వేషన్ అనే పేరుతో సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడిన బీసీ మహిళలకు ప్రత్యేక వాటా లేకపోతే అది సమాన ప్రాతినిధ్యం ఎలా అవుతుందిని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ ఇప్పటికే పార్లమెంట్ ఆమోదం పొందిన నేపథ్యంలో,దాని అమలుపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం మహిళా రాజకీయ ప్రాతినిధ్యాన్ని వేగవంతం చేయాలని చెబుతున్నప్పటికీ,బీసీ మహిళల రాజకీయ ప్రాతినిధ్యానికి స్పష్టమైన సబ్‌కోటా విధానం ప్రకటించకపోవడం సామాజిక న్యాయవాదులను ఆందోళనకు గురిచేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, మిర్యాల యాదగిరి, గుండు వెంకటేశ్వర్లు కూరెళ్ళవిజయ్,పెండెం ధనుంజయ,కట్టా హరిబాబు,వల్ల కీర్తి శ్రీనివాస్,మోత్కూర్ శ్రీనివాసాచారి,భీష్మాచారి,మల్లెబోయిన సతీష్ యాదవ్,దీకొండ శ్రీనివాస్ భద్రయ్య, రాపోల్ సత్యనారాయణ,అండెం తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్‌లు సిండికేట్ లేదంటా..? క్వాటర్లపై స్టిక్కర్లేంటని విమర్శలు



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల కేంద్రంలోని ఓ వైన్‌షాపు నిర్వహణపై గ్రామంలోని బెల్టుషాప్ నిర్వాహకులు స్థానికుల నుంచి పలు అరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో విక్రయించే మద్యం తమ వైన్ షాపు నుంచి కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని అందుకే ప్రతి క్వార్టర్ సీసాపై ప్రత్యేక స్టిక్కర్ వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసిన మద్యం సీసాలపై స్టిక్కర్లు లేకుండా తమ అనుచరులతో తనిఖీలు చేయించి స్వాదీనం చేసుకుంటున్నారని బెల్టుషాపుల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము స్వేచ్ఛగా వ్యాపారము చేసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. సిండికేట్ లేదని చెబుతున్నప్పటికీ క్వార్టర్ సీసాలపై ప్రత్యేక స్టిక్కర్లు ఎందుకు వేస్తున్నారనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు వైన్‌షాపు ప్రధాన చౌరస్తాలో ఉండటంతో మద్యం సేవించిన వారు రోడ్లపైకి రావడం వల్ల తరచూ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు. అదే ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు రద్దీగా ఉండే ప్రదేశాలు ఉండటంతో మహిళలు విద్యార్థులు వృద్ధులు ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్‌షాపు నిర్వహణ, క్వాటర్ సీసాలపై స్టిక్కర్ల వ్యవహారం బెల్టుషాపులపై జరుగుతున్నట్లు చెబుతున్న తనిఖీలపై ఎక్సైజ్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బాలాజీ ప్లైవుడ్ హార్డ్ వేర్ షాపు ప్రారంభం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్నంలోని తిపర్తి రోడ్డు, నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ ప్లైవుడ్ హార్డ్ వేర్ షాపును ఆదివారం ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ షాపు ప్రజలకు మరింత చేరువై ప్రజల మరణాలు పొందాలని దినదిని అభివృద్ధి చెందాలని అని కోరారు నాణ్యమైన సరుకులతో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు , లింగాల వెంకన్న ,పన్నాల రాఘవరెడ్డి ,చెవుగోని శ్రీనివాస్, మట్టిపల్లి వీరు,చౌవుగోని సైదులు,నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరంపట్టణానికి చెందిన మునిమాణిక్యం బ్రహ్మచారి అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగితెలుసుకున్నారు.



## యువత పాత్ర అత్యంత కీలకం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ తో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం బత్తుల లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు షేక్ హాజరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ, నూకల వేణుగోపాల్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్లు మోయిజ్, కోడిరెక్క ఇంద్ర కుమార్ పాల్గొన్నారు.

## నారగుట్ట క్రషర్ అనుమతి రద్దు కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి మండలం నారగుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న క్రషర్‌కు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోరుతూ తుక్కాపురం, గౌస్ నగర్, ఎర్రంబెల్లి, నమాత్ పల్లి గ్రామాల ప్రజలు , గ్రామాల నాయకులు జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆదివారం ఉదయం క్యాంప్ ఆఫీసులో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ పుట్ట వీరేష్ యాదవ్, కో కన్వీనర్ వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ నారగుట్టపై క్రషర్ ఏర్పాటుకు అనుమతి ఇస్తే భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ కాలుష్యం, దుమ్ము, శబ్ద కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే వ్యవసాయ భూములకు నష్టం కలగడంతో పాటు పశువులకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నారగుట్టపై క్రషర్కు ఇచ్చిన అనుమతిని వెంటనే రద్దు చేయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సమస్యను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, జేఏసీ కో కన్వీనర్‌లు ఎల్లంల వెంకటేష్ యాదవ్, జనగాం సత్తయ్య, పెద్దిటి కొండల్ రెడ్డి, పాక జహంగీర్, గుండెబోయిన దానయ్య, గడ్డల నరేష్ యాదవ్ పాల్గొనారు.

## యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ రహదారి పక్కన అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన యూత్ కాంగ్రెస్ పార్టీ జెండాను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిఖిల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఫోటోల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** హమాలీ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ బజారు మూట హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడి ప్రభుత్వ కార్మికుల సంక్షేమం వదిలి కార్పోరేట్ సంస్థల లాభాల కోసం చట్టాలను మారుస్తున్నారని అన్నారు. నేడు జరుగుతున్న జైల్ బరో కార్యక్రమంలో వందలాది మంది కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు నాయకులు బొమ్మిడి లక్ష్మి నారాయణ, సైదులు, భూపాల్, కృష్ణ, రాజు పాల్గొన్నారు.

## చిన్నారులకు కొత్త దుస్తులు లేవా?

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్:** ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై మూడునెలలు గడుస్తున్నా నిరుపేద విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్‌ల పంపిణీ చేయకపోవడంపై విద్యాశాఖ అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఈ విషయమై ఆర్‌విఎస్‌పి అధ్యక్షులు మామిడి శోభన్ బాబు ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉదాసీనతపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశమంతా ఎంతో గర్వంగా జరుపుకునే ఆగస్టు 15న జెండా పండుగ నాడు పేద చిన్నారులు పాత, చిరిగిన దుస్తులతోనే జాతీయ జెండా వందనానికి రావాలా అని నిలదీశారు. కనీసం జత దుస్తులైన పంపిణీచేయాలన్నారు.

## ముత్యంరాజు గురుస్వామికి సన్మానం




**ప్రజాపక్షం/సూర్యాపేట:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, జిల్లా కమిటి ఎన్నికల సందర్భంగా అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రంగు ముత్యంరాజు గురుస్వామిని కమిటి సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సభకు అఖిల బారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ టివి పుల్లంరాజు పాల్గొని మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ధర్మప్రచార సభ ద్వారా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అయ్యప్పతత్వంం భక్తుల చేరువకు తీసుకు వెళ్లాలని కోరారు. హిందు ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా తనను సన్మానించిన పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులకు ముత్యంరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## మన్నెం రంజిత్ యాదవ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/త్రిపురారం:** బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ జన్మదిన వేడుకలను బిజెపి మండల ప్రధాన కార్యదర్శిఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మెరుగు మహేష్, కర్ర జానకి రామ్ రెడ్డి, మెరుగు బిక్షపతి ,కందుకూరు సైదులు, కటిక మల్లికార్జున్,దామర సంతోష్,మేకల రామకృష్ణ, సిద్ధాంతి కృష్ణ, మేదరి సైదులు పాల్గొన్నారు.

## ఇండ్ల పట్టాలు పంపిణీ అభినందనీయం



**ప్రజాపక్షం/కోదాడ:** మూడున్నర సంవత్సరాల అనంతరం బాలాజీనగర్ లోని 560 లబ్ధిదారులకు అధికారులు పట్టాలు పంపిణీ చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కోదాడలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఇక మిగిలిన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలని ఆకాంక్షతో తాను శాసనసభ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో పారదర్శకంగా కలెక్టర్ పర్యవేక్షణలో లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో పలు సాంకేతిక కారణాల దృష్ట్యా పట్టాలు పంపిణీ చేయలేకపోయామన్నారు. ఈ జాప్యంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అనుభవంలేని కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల డ్రైనేజీ పైపులు దెబ్బతినడంతో విద్యుత్ లైన్లు వేయలేకపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో తాను తక్షణమే మౌలిక వసతులు పూర్తి చేసి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని పలుమార్లు ఆందోళన చేశామన్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టాలు పంపిణీ చేయడం సంతోషకరమని వ్యక్తిగత కక్షలు రాజకీయ కారణాలతో మిగిలిన ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలు తప్పుడు విధానాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె నయీం, చీమ నరేష్, ఉపేందర్‌గౌడ్, అల్వాల వెంకట్, ఉపేందర్, కరీముల్లా పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శ్రీలేఖ హస్పటల్ కోదాడ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రోహిత్‌మీసా, ఎంబిబిఎస్ స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీలేఖ కూరపాటి 150 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బిపి షుగర్ ఈసిజి తదితర పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలపై వైద్య సలహాలు అందించారు. మహిళలకు సంబధించిన ఆరోగ్య సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్‌మీసా మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్‌లోనూ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు బోరెడ్డి నవీన్, కందుల వెంకటరెడ్డి పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.

## కనీస సౌకర్యాలు లేక తల్లిదండ్రుల తీవ్ర అవస్థలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని అవంతిపురం గిరిజన బాలికల వసతి గృహం వద్ద తమ పిల్లలను చూడటానికి వచ్చే తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా నలుమూలల నుంచి ప్రతి ఆదివారం తమ పిల్లల క్షేమసమాచారాలు తెలుసుకునేందుకు ఇక్కడకు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు వస్తుంటారు. అయితే మధ్యాహ్నం 2 గంటల వరకు గేటు తీసేది లేదని, అప్పటివరకు లోపలికి అనుమతి లేదని అక్కడి సిబ్బంది నిలిపివేయడంతో తల్లిదండ్రులు గంటల తరబడి గేటు బయటే నిరీక్షించాల్సి వస్తోంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బయటే వేచి ఉండటం తీవ్ర భారంగా మారింది. కనీసం కూర్చోవడానికి సీట్లుగానీ, నిలబడేందుకు నీడగానీ లేకపోవడంతో తీవ్రమైన ఎండలో అల్లాడిపోతున్నారు. సాయంత్రం తిరిగి ఇళ్లకు వెళ్లేసరికి తీవ్ర ఆలస్యమై చీకటి పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సొంత పిల్లలను చూడటానికి వస్తే అధికారులు ఖైదీలను చూసినట్లు ప్రవర్తించడం ఎంతో బాధాకరంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వసతి గృహం వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని, మధ్యాహ్నం 12 గంటల నుంచే పిల్లలను కలిసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు.

## అనియత విద్యా బోధకుల బకాయిలు, కోర్టు కేసులపై సమీక్ష



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉమ్మడి నల్లగొండ జిల్లా అనియత విద్యా బోధకులు, సూపర్వైజర్ల ముఖ్య సమావేశం ఆదివారం ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిల విడుదల, న్యాయస్థానాల్లో కొనసాగుతున్న కోర్టు కేసుల ప్రస్తుత పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం అనుసరించాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై సభ్యులు పలు సూచనలు చేశారు. బోధకుల సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఇదే వేదికపై మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని విశేష సేవలు అందించిన ఉద్యమకారుడు మహిముద్ ను సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఉద్యమంలో ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. విద్యా రంగంలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొంటూ తమ హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షులు మహిముద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటయ్య, పర్వతాలు, సూపర్వైజర్లు, బోధకులు తదితరులు పాల్గొన్నారు.



## సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/మునుగోడు :**స్థానిక ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి సుశీల ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి పుట్టినరోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సమాజ సేవలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తనదైన ముద్ర వేసిందని, ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి నిరుపేదలకు,విద్యార్థులకు,మహిళలకు నిరంతరం అండగా నిలుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 32 నెలలుగా పెన్షన్ పేరుతో ఊరించి దగా

**ప్రజాపక్షం/వేములపల్లి:** పెన్షన్ల పేరు చెప్పి 32 నెలలుగా ఊరించి ప్రజలను దగా చేస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ అన్నారు.ఆదివారం అయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వృద్ధులకు వితంతువులకు రూ.4వేలు వికలాంగులకు రూ.6వేలు ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారం దక్కి 32 నెలలు గడిచిన పెన్షన్లు మంజూరు చేయకపోవడం వారిని మభ్య పెట్టడమే అవుతుందని అన్నారు,కొత్తగా ప్రకటించిన పెన్షన్ లిస్టులో 57 యేండ్లు నిండిన వృద్ధులకు చోటు ఎక్కడ అని ప్రశ్నిచ్చారు,ఇప్పటికైనా ప్రభుత్వం వారిని గుర్తించి ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చూడాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా బత్తుల కిరణ్



**ప్రజాపక్షం/మునగాల:** బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా బత్తుల కిరణ్‌ను నియమిస్తూ బిసిసంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేసి నియామకపత్రాన్ని కిరణ్‌కు అందజేశారు. నూతనంగా నియామకమైన బత్తుల కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని, జిల్లాలో వారంలో ఒక రోజు ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని బిసి విద్యార్థి సదస్సులు నిర్వహించి బిసిల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్, బిసి సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోచమ్మ దేవి బోనాల పండుగ

**ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి :**మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డ్ మార్కెండయ నగర్ లో ఆదివారం పోచమ్మ దేవి బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. బోనాల ఉత్సవలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని, ప్రతి పూజలు నిర్వహించి తెలంగాణలో బోనాల పండగకి చాలా ప్రత్యేకత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఏలే శ్రీనివాస్, రామిడి యాదిరెడ్డి, సీత మణికంత, చేర్కు రాము గౌడ్ పాల్గొన్నారు.



